
ఆంధ్రజ్యోతి
శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 28.7 । కనిష్ఠం 10.0
కామారెడ్డి జిల్లా వార్తలు
5
ఆదివారం 2 మార్చి 2025



ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం స్థల పరిశీలన

లింగంపేట, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మోతె శివారులో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణం కోసం శనివారం స్థలాన్ని తహసీల్దార్ నరేందర్ పరిశీలించారు. మండలానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరైందని ఎమ్మెల్యే మదన్ మోహన్ ఇటీవల వెల్లడించిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే ఆదేశాల మే రకు భవన నిర్మాణానికి మోతె శివారులోని సర్వేనెంబర్ 164లో గల 20 ఎకరాల స్థలాన్ని పరిశీలించినట్లు తహసీల్దార్ నరేందర్ తెలిపారు.





- కుటుంబ తగదాలు, వివాహేతర బంధాలతో హత్యలు
- భూ వివాదాల్లోనూ దారుణాలు
- జిల్లాలో వారానికో హత్య
- మద్యం మత్తు, క్షణికావేశంలోనే అఘాయిత్యాలు
- జిల్లాలో కలకలం రేపుతున్న వరుస హత్యలు
- తాజాగా నడిరోడ్డుపైనే భార్యను కత్తితో పొడిచి హత్య చేసిన భర్త

MURDER

తెగిపోతున్న బంధాలు

కుటుంబ కలహాలు, ఆస్తి తగదాలు, వివాహేతర సంబంధాలు ప్రశాంత జీవితంలో కల్లోలం సృష్టిస్తూ హత్యలకు దారితీస్తున్నాయి. చాలా కేసుల్లో రక్త సంబంధీకులే నేరస్తులుగా మారుతుండడంతో బంధాలు తెగిపోతున్నాయి. జిల్లాలో తరచూ చోటు చేసుకుంటున్న హత్యలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. వారం పదిరోజులకో హత్య జరుగుతోంది. క్షణికావేశంతో మద్యం మత్తులోనే ఎక్కువగా దారుణాలు చోటుచేసుకుంటున్నట్లు స్పష్టం అవుతుంది. చాలా కేసుల్లో కుటుంబసభ్యులే హంతకులవుతుండడం కలవరపరుస్తోంది. భార్యను భర్త.. భర్తను భార్య.. తల్లిని కొడుకు కొడుకు తండ్రిని పలు కారణాలతో కుటుంబ సభ్యులే హత మారుస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో నడిరోడ్డుపై భార్యను కత్తితో పొడిచి హతమార్చిన ఘటన తీవ్ర కలకలం రేపింది.

• కామారెడ్డి, మార్చి1 (ఆంధ్రజ్యోతి)

• వారానికో హత్య

జిల్లాలో వరుస హత్యలు తీవ్ర కలవరం పెడుతున్నాయి. ఏదో ఒక కారణంతో హత్యలకు ఒడిగడుతున్నారు. ఈ ఏడాది రెండునెలల కాలంలోనే 7 హత్యలు చోటుచేసుకున్నాయి. గత ఏడాది 37 హత్యకేసులు నమోదయ్యాయి. శనివారం కామారెడ్డి జిల్లాకేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో బస్టాండ్ ముందు నడిరోడ్డుపై మహేశ్వరి (45) అనే మహిళను భర్త నర్సింలు కత్తితో విచక్షణ రహితంగా పొడిచి హత్యచేశాడు. అనంతరం తానుకత్తితో పొడుచుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ కలహాలే హత్యకు కారణమని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. నాలుగురోజుల క్రితం పిట్లం మండలంలో ఆస్తితగదాలతో తల్లికొ డుకు మధ్యగొడవ జరుగగా కొడుకు తల్లిని కొట్టి చంపాడు. ఈనెల 16 న మాచారెడ్డి మండలానికి చెందిన ఇద్దరు అన్నదమ్ముళ్ల మధ్య తగదాలు చోటుచేసుకున్నాయి. మేడ్చల్ మండల కేంద్రంలో నడిరోడ్డుపై అన్న ఉమేష్(30)పై తమ్ముళ్లు రాకేష్, లక్ష్మణలు నడిరోడ్డుపై విచక్షణ రహితంగా పొడిచి దారుణంగా హత్యచేసిన ఘటన కలకలం రేపింది. జనవరి 18న రామారెడ్డి మండలం అన్నారం గ్రామంలో రవి (41) అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. భూ వివాదాల్లో రవి సోదరుడి కుటుంబ సభ్యులే హత్యచేశారు. జనవరి 21 న నస్రూళ్లబాద్ మండలం నెమలి గ్రామంలో మైసయ్య (41) అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. మైసయ్య భార్య మరోకరితో కలిసి అతనిని హతమార్చారు. వివాహేతర సంబంధమే హత్యకు కారణమని వెల్లడైంది. అదేరోజు మాచారెడ్డి మండలం ఎల్లంపేటలో కుటుంబ కలహాలతో భార్య, తండ్రి కలిసి భర్త స్వామిపై దాడిచేశారు. ఈ ఘటనలో స్వామి మృతిచెందాడు. భిక్కనూరు మండలం మల్లుపల్లికి చెందిన నారాయణ (42) సంగారెడ్డిలో హత్యకు గురయ్యాడు. నారాయణ భార్య మరికొందరు కలిసి పథకం ప్రకారం హతమార్చారు. ఇలా జిల్లాలో వారానికో హత్య చోటుచేసుకుంటున్నాయి.

జిల్లాలో నాలుగేళ్లలో నమోదైన హత్య కేసుల వివరాలు

సంవత్సరం	హత్యలు
2021	37
2022	39
2023	28
2024	37
2025 (ఇప్పటివరకు)	7

• కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి

చాలా కుటుంబాల్లో డబ్బులు, ఆస్తి విషయాలలో విభేదాలు, గొడవలకు కారణమవుతున్నాయి. కొన్ని సంఘటనలలో భార్య, భర్తల మధ్య తలెత్తుతున్న విభేదాలు అయితే హత్యకు లేదా ఆత్మహత్యకు దారితీస్తున్నాయి. అన్నదమ్ములు, తండ్రి కొడుకులు, బావ, బావమరుదులు, అత్తకోడళ్లు ఇలా అయినవారే హంతకులుగా మారుతున్నారు. ఆస్తి విషయాల్లో తలెగ్గిన సమ స్య కూర్చొని పరిష్కరించుకోవచ్చు. అవసరమైతే కులపెద్దలు, బంధువులు అది కాదంటే న్యాయపరంగా కొట్లాడి పరిష్కరించుకోవచ్చు. కానీ ఆవేశంలో దాడులకు పాల్పడుతుండడంతో ప్రాణాలు పోతున్నాయి. ఆయా ఘటనలతో ప్రాణాలు పొయిన వ్యక్తి కుటుంబం, ప్రాణాలు తీసిన వ్యక్తి కుటుంబం రోడ్డున పడాల్సి వసస్తోంది.

• వివాహేతర సంబంధాలతో..

జిల్లాలో ఆత్మహత్యలు, హత్యలకు వివాహేతర సంబంధాలు కారణమవుతున్నాయి. గత ఏడాది సుమారు 10 వరకు వివాహేతర సంబంధాలతోనే హత్యలు జరిగాయి. అలాగే ఆత్మహత్యల కేసుల్లో కుటుంబ కలహాలను కారణంగా పేర్కొంటున్న చాలా కేసుల్లో వివాహేతర సంబంధాలే ఆత్మహత్యలకు కారణమని తెలుస్తోంది. భార్య లేదా భర్త వివాహేతర సంబంధాలు పెట్టుకున్నప్పుడు కుటుంబాల్లో గొడవలు మొదలై పరిస్థితి చేజారిపోతోంది. కొన్నిసార్లు ఒకరిపై ఒకరు దాడులు (తరువాయి 8వ పేజీలో..)

కామారెడ్డిలో భార్యను హత్య చేసిన భర్త

- గొంతు, కడుపులో విచక్షణ రహితంగా పొడవడంతో అక్కడికక్కడే మృతి
- ఆపై తాను పొడుచుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన వైనం
- నర్సింలు పరిస్థితి విషమం.. నిజామాబాద్ జీజీహెచ్‌కు తరలింపు



ఘటనా స్థలం వద్ద మహేశ్వరి మృతదేహం

మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఏఎస్పీ, సీఐ



కామారెడ్డిటౌన్, మార్చి1 (ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని నిజాంసాగర్ రోడ్డులో గల బస్టాండ్ ప్రాంతంలో భార్యను హత్య చేసి భర్త ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని ఆర్బీ నగర్‌లో నివాసం ఉండే నర్సింలు (60), అతని భార్య మహేశ్వరీ (45) నిజాంసాగర్ రోడ్డులో గల బస్టాండ్ వద్దఉన్న సులబ్ కాంప్లెక్స్‌లో పని చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా ఇద్దరు మధ్య గొడవలు జరుగుతుండగా శనివారం సైతం ఇద్దరు మధ్యాహ్నం 2గంటల ప్రాంతంలో గొడవ పడ్డారు. దీంతో కోపోద్రిక్తుడైన నర్సింలు పక్కనే ఉన్న కత్తిని తీసుకుని మహేశ్వరీ గొంతు, కడుపులో విచక్షణ రహితంగా పొడిచాడు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. బస్టాండ్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న వారు అడ్డుకునే (తరువాయి 8వ పేజీలో..)



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

పారిశుధ్య పనులు ఆపొద్దు

• పారిశుధ్య పనుల పరిశీలనలో కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డిటౌన్, మార్చి1 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని కలెక్టర్ ఆశీష్‌సాంగ్వాన్ అన్నారు. శనివారం ఉదయం మున్సిపల్ ఎరిధిలోని ఓల్డ్ ఎన్‌హెచ్ -7, నిజాంసాగర్ రోడ్డు ప్రాంతాల్లో మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. పట్టణంలోని నిరంతర పారిశుధ్య పనులు నిర్వహించాలని, మురికికాల్వలలో ఉన్న చెత్తను తొలగించాలని తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలు, చెట్లకు ప్రతీ రోజు నీటిని పోయాలని తెలిపారు. అక్కడే ఉన్న పబ్లిక్ టాయిలెట్‌లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా హౌజింగ్ బోర్డు వాకర్స్ కలెక్టర్‌ను కలిసి హౌసింగ్ బోర్డు కాలనీని సందర్శించాలని, మొక్కలకు అవసరమైన నీటి సరాఫరాకు బోర్‌ను మరమ్మతు చేయించాలని కోరారు. కార్యక్రమంలో కమిషనర్ రాజేందర్‌రెడ్డి, శానిటరి ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

• ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా జరిగేలా నిర్వహించాలి

ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా, మాల్ ప్రాక్టిస్‌కు తావివ్వకుండా నిర్వహించాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తెలిపారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 5 నుంచి 25 వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా పరీక్షకేంద్రాల్లో అన్నిఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఇప్పటికే జిల్లా సమన్వయ కమిటీ సమావేశం సంబంధిత అధికారులతో నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో 38 కేంద్రాల్లో 18,469 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఇందులో మొదటిసంవత్సరంలో 8743మంది, ద్వితీయ సంవత్సరంలో 9726మంది పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సూపరిటెండెంట్ రూంలో సీసీటీవీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏరోజుకారోజు ప్రశ్నపత్రాలు పోలీసుస్టేషన్ నుంచి బందోబస్తుతో తీసుకురావాలని తెలిపారు. ఇన్విజిలేషన్ డ్యూటిలు పక్క మండలం నుంచి వేయాలని సూచించారు. పరీక్షలు ప్రశాంతంగా ఏ సమస్య తలెత్తకుండా నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఇంటర్ నోడల్ అధికారి షేక్‌సలాం, పరీక్షల విభాగం అధికారులు పాల్గొన్నారు.



కళావిహీనం.. నిజాంసాగర్ పర్యాటకం!

- గత ప్రభుత్వ హయాంలో రూ. లక్షలు వెచ్చించినా కానరాని పర్యాటకం
- ఏకో పర్యాటకం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టేనా?

7

ప్రతీ ఎకరాకు సాగునీరు అందిస్తాం

• పంటలు గట్టెక్కేంత వరకు అధికారులు కష్టపడి పని చేయాలి: బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



అధికారులతో సమీక్ష జరుపుతున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నిజాంసాగర్, మార్చి1 (ఆంధ్రజ్యోతి): యాసంగి సీజన్‌లో ఆయకట్టు కింద సాగు చేస్తున్న పంట పొలాలకు పూర్తిస్థాయిలో సాగర్ నీరు అందిస్తామని, ప్రతి ఎకరానికి సాగునీరు అందుతుందని నీటి కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బీన్ హందాన్ కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్లు శ్రీనివాస్ మధుసూదన్‌లతో కలిసి ఆయన శనివారం నిజాంసాగర్ ప్రధాన కాలువ ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల తీరును పరిశీలించిన అనంతరం ప్రాజెక్టులో ఉన్న నీటి నిల్వలను పరిశీలించారు. అనంతరం గుల్లస్తి వద్ద నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ మొదటి ఆయకట్టు నుంచి చివరి ఆయకట్టు వరకు ఆయకట్టు కింద సాగవుతున్న పంటలు చేతికి అందేంత వరకు అధకారులు మరింత కష్టపడి పని చేయాలని సాగునీటిని అవసరాల మేరకే వినియోగించుకునేలా ఇటు అధికారులు అటు రైతులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయకట్టు అవసరాల మేరకు తూముల నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ప్రసుత్తం నిజాంసాగర్ ప్రాజెక్టులో 1405.00 అడుగులు 17.80 టీఎంసీలకు గాను 1397.98 అడుగులు 9.31 టీఎంసీల నీరు నిల్వ ఉందని అన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో 1405.00 అడుగులు 17.80 టీఎంసీలకు గాను 1397.98 అడుగులు 9.31 టీఎంసీల నీరు నిల్వ ఉందని అన్నారు. సమావేశంలో ఈఈ సోలోమన్, ఏఈలు శివకుమార్, సాకేత్ ఉన్నారు.

చెక్‌డ్యాంలతో పెరిగిన భూగర్భ జలాలు 7

రంజాన్ వేళలు

ఆదివారం	సోమవారం
ఇఫ్తార్	సహర్
సా.6.28	ఉ.5.11




ప్రజలను దొప్పి పొడవడంలో, పరోక్షంగా వారి లోపాలను ఎత్తిచూపడంలో ఆసక్తి కనబరిచే ప్రతి ఒక్కరికీ వినాశనం తప్పదు.



- నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు
- ముస్తాబైన మసీదులు
- ఇఫ్తార్, సహర్ సమయాల్లో సైరన్‌ల కూతలు
- జిల్లావ్యాప్తంగా నెల రోజులపాటు ఆధ్యాత్మిక సందడి

చాంద్ నజర్ ఆగయా!



నాగిరెడ్డిపేట, మార్చి1 (ఆంధ్రజ్యోతి): ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం ప్రారంభమైంది. శనివారం రాత్రి నెలవంక దర్శనంతో ఆదివారం నుంచి (నేటి నుంచి) రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమైయ్యాయి. పవిత్రరంజాన్ మాసం ప్రారంభం కావడంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో నెల రోజులపాటు ఆధ్యాత్మిక సందడి నెలకొననుంది. ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ రంజాన్ మాసంలోనే అవతరించబడిందనేది ముస్లింల విశ్వాసం. దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహూ అలైహివసల్లంపై ఖురాన్‌ను సృష్టికర్త అల్లాహ్ అవతరింపజేశారు. రంజాన్ మాసంలో ఖురాన్ అవతరించబడడంతో ఈమాసానికి ఎంతో ప్రాముఖ్య కలిగింది. దీంతో రంజాన్ మాసంలో ప్రతీ ముస్లిం నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు పాటిస్తారు. దీక్షాపరులు ప్రతీ రోజు ఐదు సార్ల నమాజ్ చేస్తూ, ఖురాన్‌ను పఠిస్తూ, దైవ చింతనలో గడుపుతారు. అల్లాహ్ నామస్మరణలో నిమగ్నమవుతారు.

రంజాన్ కఠోర ఉపవాస దీక్షలు

ముస్లింలు వయో, లింగ భేదం లేకుండా రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలను పాటిస్తారు. సూర్యోదయానికి ముందే తెల్లవారు జామున రంజాన్ మాసపు ప్రత్యేక క్యాలెండర్ ప్రకారం నిర్ణీత సమయానికి సహర్ వేళలో భోజనం ముగించుకొని అప్పటి నుంచే ఉపవాస దీక్షను ప్రారంభిస్తారు. తిరిగి సాయంత్రం సూర్యాస్తమయం అయ్యాక ఇఫ్తార్‌తో దీక్షను ఖర్జూరపళ్లతో, వివిధ రకాల పండ్లు, ఫలాలతో దీక్షను విరమిస్తారు. దైవ ప్రవక్త హజ్రత్ ముహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖర్జూర పళ్లతోనే ఉపవాస దీక్షను విరమించే వారిని విశ్వసించే ముస్లింలు ఖర్జూర పళ్లతోనే తమ ఉపవాసాన్ని విరమిస్తారు. రంజాన్ ఉపవాసదీక్షతో పాపాలు తొలగుతాయని ముస్లింల విశ్వాసం.

ఉపవాస దీక్షతో జీవన విధానంలో మార్పు

ఉపవాస దీక్షతో మనిషి జీవన విధానంలో ఎంతో మార్పు కలుగుతుంది. ముస్లిం క్యాలెండర్ ప్రకారం తొమ్మిదవ మాసం పేరు రంజాన్. షాబాన్ మాసం తర్వాత నెలవంక దర్శనంతో రంజాన్ పవిత్ర మాసం ప్రారంభమవుతుంది. ఉపవాస దీక్షలను ఫార్సీ భాషలో రోజా అంటారు. అరబ్బి భాషలో సౌమ్ అని అంటారు. రోజా (ఉపవాస దీక్ష)ను చేపట్టడంతో ఆహార పానీయాలు మానడమే కాకుండా భక్తిమార్గంలో, దైవచింతనలో గడపడంతో మనిషి జీవన విధానంలో ఎంతో మార్పు కలుగుతుంది. ఉపవాస దీక్షపరులు ప్రతీరోజు సుమారు 14గంటలపాటు ఉపవాస దీక్షలో గడుపుతారు. చెడుమాట్లాడకుండా, ఎవరిని నిందించకుండా, కృ శారీరక, మానసిక వాంఛలకు దూరంగా నిగ్రహంతో ఉంటూ దైవ చింతన లోనే గడుపుతారు.

రంజాన్ మాసంలో ప్రత్యేక తరావి నమాజ్

ముస్లింలు ప్రతీరోజు ఐదుసార్లు నమాజ్ చేయడంతోపాటు రంజాన్ మాసంలో ప్రత్యేక నమాజ్ అయిన తరావి నమాజ్‌ను ప్రత్యేకంగా చేస్తారు. రాత్రివేళలో ఇషా నమాజ్ అనంతరం ఈ ప్రత్యేక తరావి నమాజ్‌ను చేస్తారు. రంజాన్ (తరువాయి 8వ పేజీలో..)

పండుగలను శాంతి యుత వాతావరణంలో జరుపుకోవాలి : ఏఎస్పీ చైతన్యరెడ్డి 8

నవీపేటలో వరుస బైక్ దొంగతనాలు



నవీపేటలో బైక్ నుంచి పెట్రోల్‌ను అపహరిస్తున్న గుర్తు తెలియని దొంగ

● ఆందోళన చెందుతున్న స్థానికులు

నవీపేట,మార్చి1(ఆంధ్రజ్యోతి): నవీపేటలో బైక్ దొంగలు రెచ్చిపోతున్నారు. గత వారం రోజులలో దొంగలు సుమారు 10బైక్‌లు ఎత్తుకెళ్లారని స్థానికులు పేర్కొన్నారు. ఇందులో కొన్ని బైక్‌లను దొంగతనం చేసి మరో చోట వదిలేస్తుండగా మరి కొన్ని బైక్‌లను మాయం చేస్తున్నారు. ఇందులో కొందరు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేస్తుండగా మరి కొందరు పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడంతో విషయం ఆలస్యంగా తెలుస్తుంది. గత సోమవారం రాత్రి నవీపేటకు చెందిన వసంత్ రాథోడ్‌కు చెందిన బైక్‌ను దొంగలు ఎత్తుకెళ్లగా బుధవారం రాత్రి నర్సింహా స్వామి అనే వ్యక్తికి చెందిన హోండా షైన్‌బైక్ అపహరణకు గురైంది. గురువారం రాత్రి శివాజీనగర్ కాలనీకి చెందిన పల్లికొండ శ్రీనివాస్‌కు చెందిన బైక్‌ను దొంగలు ఎత్తుకెళ్లగా అదే రోజున తడగామ కాలనీకి చెందిన గొల్ల నాగరాజు బైక్‌ను దొంగలు ఎత్తుకెళ్లి పల్లికొండ శ్రీనివాస్ ఇంటి వద్ద వదిలివెళ్లారు. శుక్రవారం రాత్రి నవీపేటకు చెందిన ర్యాగల్ల ప్రభాకర్‌కు చెందిన పల్సర్ బైక్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు. ఇదే ఇంటి సమీపంలో ఉన్న మరో బైక్ నుంచి దొంగలు పెట్రోల్‌ను ఎత్తుకెళ్లారు. అలాగే అదే రోజు రాత్రి సూర్యనారాయణ అనే వ్యక్తికి చెందిన బైక్‌ను ఎత్తుకెళ్లి బాసర రోడ్డు మూల మలుపు వద్ద బైక్‌ను వదిలివెళ్లారు. శనివారం ఉదయం 11గంటల సమయంలో నవీపేట మేకల సంతకు బోధన్‌కు చెందిన మహేష్ అనే మేకల వ్యాపారి బైక్‌పై వచ్చాడు. తన బైక్‌ను స్థానిక పశువుల ఆసుపత్రి పక్కన నిలిపిఉంచి మేకల సంతకు వెళ్లి తిరిగి వచ్చేలోగా ఫ్యాషన్ ప్రో బైక్ మాయమైంది. బైక్ దొంగతనాలకు సంబంధించి పలుచోట్ల సీసీ కెమెరాల్లో దొంగల ఆనవాళ్లు నమోదయ్యాయి. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు బైక్ దొంగల ఆచూకీపై గాలింపు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఐడీ పార్టీ పోలీసు సిబ్బంది సైతం నవీపేటలో శనివారం బైక్ దొంగల ఆచూకీ గురించి గాలింపు జరిపారు. ఈ విషయంపై ఎస్ఐ వినయ్ మాట్లాడుతూ త్వరలోనే బైక్ దొంగలను పట్టుకుంటామని అన్నారు.

విద్యార్థులకు ఉచిత కంటి వైద్యపరీక్షలు

ముప్కాల్, మార్చి1(ఆంధ్రజ్యోతి): జాతీయ అంధత్వ నివారణలో భాగంగా ఆర్‌బీఎస్‌కె ఆధ్వర్యంలో శనివారం బాల్కొండ కస్తూర్బ పాఠశాలలో విద్యార్థులకు కంటి వైద్యపరీక్షలు నిర్వహించినట్టు ఎంఈవో బట్టు రాజేశ్వర్ తెలిపారు. ప్రతీ గ్రామంలోని పాఠశాలకు ఆర్‌బీఎస్‌కె ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి విద్యార్థుల్లో కంటి సమస్యలను గుర్తించి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలను అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని, జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా ప్రతీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంటి సమస్య లేకుండా చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యడాక్టర్ గురురాజ్, మెడికల్ ఆఫీసర్ సూర్యనారాయణ, ఎఎస్ఎం స్వరూపరాణి, ఎస్.వో.భవాని, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



ఏర్గట్లలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మానాల

ఏర్గట్ల,మార్చి 1(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్‌నాయకుడు రేండ్లరాజారెడ్డి తల్లి గంగవ్వ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా, తాళ్లరాంపూర్ గ్రామానికి చెందిన క్యాతం నవీన్ అనారోగ్యంతో మృతి చెందగా శనివారం రాష్ట్ర కోఆపరేటివ్ ఛైర్మన్, జిల్లాకాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు సోమ దేవరెడ్డి, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆడెపు గంగాప్రసాద్, మాజీజడ్పీటీసీ గుల్లె రాజేశ్వర్, రేండ్ల రమేష్, సున్నపు అంజయ్య, కొరిపెల్లి లింగారెడ్డి, వెంకట్‌రెడ్డి, సున్నపు అంజయ్య, మునీర్‌లు పాల్గొన్నారు.

స్థలం కబ్జాపై కమిషనర్‌కు ఫిర్యాదు



మున్సిపల్ కమిషనర్ రాజుకు ఫిర్యాదు చేస్తున్న కాలనీవాసులు

ఆర్మూర్‌టౌన్, మార్చి1(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రాజారాంనగర్ శివాలయం దగ్గర ఉన్న స్థలం కబ్జాపై మున్సిపల్ కమిషనర్ రాజుకు కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. రాజారాంనగర్ కాలనీలో శివాలయం ఆలయం వెనుక ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేసి కమ్యూనిటీహాల్ నిర్మాణానికి ప్రయత్నం చేస్తు న్నారని, పండగలు వచ్చినప్పుడు అన్నదానాన్ని గత 20ఏళ్లుగా అట్టి స్థలంలో నిర్వహిస్తున్నామని, తక్షణమే కబ్జాకు గురికాకుండా చూడాలని కాలనీవాసులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కొట్టూరు ఆనంద్, గట్ల శ్రీనాథ్, అలిశెట్టి నారాయణ, శివాలయం కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్లలో బేటీ బచావో.. బేటీ పడావో

ఏర్గట్ల,మార్చి1(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలలో శనివారం బేటి బచావో.. బేటీ పఢావో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సీడీపీవో స్వర్ణలత తెలిపారు. అందు లో భాగంగా బాలికల అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, బాలికల సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కృష్ణచారి,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నరస్వతి, అంగన్‌వాడీలు చంద్రకళ, శారద, సులోచన, శోభ, విద్యార్థులు పాల్గొన్నారు.

హనుమాన్ మాల చాలా పవిత్రమైనది

బోధన్‌రూరల్,మార్చి1(ఆంధ్రజ్యోతి): హనుమాన్ మాల చాలా పవిత్రమైనదని, ప్రతి రోజు నిత్యం హనుమాన్ పారాయణం చేస్తే సకల శుభాలు కలుగుతాయని వేద పండితులు ప్రవీణ్ మహరాజ్ అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని మారుతీ మందిరంలో మార్గశిర మాస హనుమాన్ మండల దీక్ష 41రోజుల దీక్షను తీసుకునే హనుమాన్ స్వాములకు మంత్రోచ్ఛరణల మధ్య హనుమాన్ మాలను హనుమాన్ స్వాముల మెడలో వేశారు. ఉదయం పూట హనుమాన్ మాలల కార్యక్రమం అనంతరం హనుమాన్ చాలీసాను పఠించారు. హనుమాన్ చాలీసా పారాయణంతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ గుండెటి శంకర్, బోదు శేఖర్, చందు, విజయతో భక్తులు పాల్గొన్నారు.

మాదిగ అమరవీరులకు నివాళులు



శక్కర్‌నగర్ చౌరస్తాలో నివాళులు అర్పిస్తున్న దృశ్యం

నిజామాబాద్ అర్బన్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి):ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు శనివారం ఎంఆర్‌పీఎస్, మాదిగ ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో నగరంలోని పాత అంబేద్కర్ భవన్‌లో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా ఇంచార్జి, రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటస్వామి, జిల్లా అధ్యక్షుడు ప్రమోద్‌లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి అసువులు బాసిన మాదిగ జాతి అమరవీరులకు ఎస్సీ వర్గీకరణను తొందరగా అసెంబ్లీలో ప్రవేశపెట్టే దిశగా మరో పోరాటానికి పిలుపునిచ్చిన మందకృష్ణ మాదిగ ఆదేశాలను పాటించి 11 శాతం రిజర్వేషన్ సాధించి అమరులకు అంకితం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిల్మల సురేష్, సరికెల పోశెట్టి, మారుతి, శ్రీనివాస్, తెడ్డు గంగారాం, మైలారం బాను, మహేష్, యమున, తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన సురేందర్ మాదిగ, దామోదర్ మాదిగ, మహేష్ మాదిగ, ప్రభాకర్ మాదిగ, భారతి అక్క వీరు గత 30సంవత్సరాలుగా ఏబీసీడీ వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటంలో 16సంవత్సరాల క్రితం హైదరాబాద్ ముట్టడి సందర్భంగా అమరులయ్యారని రాష్ట్ర మాదిగ, మాదిగ ఉప కులాల ఛైర్మన్ మేడి పాపన్న అన్నారు. బోధన్ నియోజకవర్గ కమిటీ జిల్లా, రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రాం విగ్రహం వద్ద అమరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు మందుగుల విద్యాసాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగురావు, జిల్లా అధికార ప్రతినిధి ఉప్పల రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి మహేందర్, పెద్దింటి సురేష్, మల్లేశం, రమణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

● సాలూర మండల కేంద్రంలో అమరవీరులకు నివాళులు కార్యక్రమం నిర్వహించారు. వారి త్యాగమే నేటి ఎస్సీ వర్గీకరణ అని ముక్తకంఠంతో గొంతు ఎత్తి చాటారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షుడు లింబూరి లక్ష్మణ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో 30సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి దిలీప్ మాదిగ, విజయ్ మాదిగ, ఆంజనేయులు, సుభాష్, అశోక్, చందు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సుభాష్‌నగర్: వర్గీకరణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పిం చారు. జిల్లా కేంద్రంలోని బోర్గాం(పి) చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు నాగభూషణం ఆధ్వర్యంలో అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల పాటు ఏబీసీడీ వర్గీకరణ కోసం మందకృష్ణ నాయకత్వంలో పోరాటం జరుగుతుందని అన్నారు. ఈపోరాటంలో ఎందరో మాదిగ పోరాట యోధులు అమరులయ్యారని అన్నారు. రేవంత్‌రెడ్డి మోసం చేస్తే మాదిగల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులుగంగారాం,రాములు,గంగనర్సయ్య, మల్లేష్,ఆశనారాయణ, సుజిత్, శ్రీకాంత్, కిషన్, మనోహర్, శంకర్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: ఎస్సీ వర్గీకరణ ఉద్యమ బాటలో అమరులైన దళిత నాయకులకు డిచ్‌పల్లి మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘన నివాళ్లు అర్పించారు.ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ... మంద కృష్ణ మాదిగా నేతృ త్వంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమ పంథాతోనే ఎస్సీవర్గీకరణ జరిగిందని,ఉద్యమబాటలో అమరులైన వారికి ఘననివాళ్లు అర్పించారు. అమరుల కుటుంబాలకు ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయ కులు నర్సయ్య, సాయిలు, సుమన్, గణేశ్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: మండల కేంద్రంలో శనివారం మాదిగ అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరుల చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, చిందుల సాయిలు, జీవన్, బాబు, వెంకట్, ప్రవీణ్ తదితరులున్నారు.

మోర్తాడ్: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీవర్గీకరణకు తమ ప్రాణాలు అర్పించిన అమరవీరులకు మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. అమరువీరులకు చిత్రపటాల వద్ద కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రవి, దళిత సంఘ సభ్యులు దండు గంగాధర్, గురువయ్య, గంగాధర్,సంజీవ్,నాగభూషణం, ఆనంత్‌రావు, రాజ్‌కుమార్, మురళీ, పాల్గొన్నారు.

కోటగిరి: కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ అమరవీరులకు ఘన నివాళి అర్పించారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో 11 మంది ఉద్యమకారులు అసువులు బాసినట్లు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు పోచారం పేర్కొన్నారు. వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమంలో మరణించిన ఉద్యమకారుల పేరు మీద స్థూపం ఏర్పాటు చేయడంతో పాటు వారి కుటుంబాలకు రూ.25 లక్షల ఆర్థికసాయంతో పాటు, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్‌నాయకులు శ్రీకాంత్,శ్రీనివాస్, దినేష్, సాయిలు, యాదవ్, సంజీవ్‌కృష్ణ, రాములు, సంగయ్య, తదితరులు ఉన్నారు.

ఆర్మూర్‌రూరల్: పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తాలో ఎమ్మార్పీఎస్, మాదిగ సంఘాల ఆధ్వర్యంలో శనివారం మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించారు. మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరులైన పలువురి అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 1994 జులై 7న ప్రకారం జిల్లా ఇదుముడి గ్రామంలో ఎస్సీవర్గీకరణ ఉద్యమం మొదలైందని, 30ఏళ్ళ సుదీర్ఘ పోరాటంలో మాదిగ బిడ్డలు ఎందరో అమరులయ్యారని వారి త్యాగాలను భవిష్యత్ తరాలకు చరిత్రగా అందిస్తామని ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర భూమన్న, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు మైలారం బాలు, మాజీఎంపీపీ పస్క నర్సయ్య, రింగుల భూషణ్, గంగోని స్వామి, ఎల్‌టి.కుమార్, రాములు, నర్సింలు, జంగం గోపి, మల్కన్న, భూమయ్య, సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ గ్రామంలో ఎస్సీవర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. అమరవీరుల ఫ్లెక్సీతో డప్పుల దరువుతో ఊరేగింపుగా వచ్చి అంబేద్కర్ వద్ద అమరువీరుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కనక శ్రీదీప్, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వరుణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు సంకెపల్లి గంగాధర్, విప్లవ్, రాములు, ప్రేమ్, రాజేందర్, శ్రీనివాస్, మహేష్, సందేష్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు



మెండోరలో..

మెండోర: మండల కేంద్రంలో మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మహేష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎస్సీవర్గీకరణ కావాలని తమ కుటుంబం కోసం ఆలోచించకుండా ఏబీసీడీ వర్గీకరణ అమలు చేస్తేనే మా మాదిగలు మాదిగ ఉపకులాలు బాగుపడతాయని ప్రాణదారం చేసిన మాదిగ అమరవీరులకు జోహార్లు, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు గుంటి నిశాంత్, మాకూరి గణేష్, గుంటి సాయన్న, తెడ్డు శ్రీనివాస్, మాకూరి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

సుభాష్‌నగర్: ఎస్సీవర్గీకరణలో ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పిం చారు. జిల్లా కేంద్రంలోని పూలాంగ్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా జాతీయ ముఖ్య సలహాదారులు దళితరత్న అవార్డు గ్రహిత ఎర్రం రాంచందర్ మాట్లాడుతూ రిజర్వేషన్ హక్కుల సాధన కోసం పోరాడి ప్రా ణాలు అర్పించిన మాదిగ వీరులను జాతి మర్చిపోదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాష్ట్ర కార్యదర్శి దాసారం కృష్ణమాదిగ, శ్రీనివాస్ మాదిగ, జిల్లా కార్యదర్శి కంజర యాదగిరి మాదిగ, అర్బన్ ఉపాధ్యక్షుడు వినాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో..



డిచ్‌పల్లిలో ..



మోర్తాడ్‌లో..

విహారయాత్రకు వెళ్లిన విద్యార్థులు



హైదరాబాద్‌లో జూపార్కును సందర్శిస్తున్న విద్యార్థులు

ముప్కాల్, మార్చి1(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు విద్యతో పాటు విజ్ఞాన విహారయాత్ర ఎంతైన అవసరమని ఎంఈవో బట్టు రాజేశ్వర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ఆధునీక పరిశోధన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంశ్రీ)లో భాగంగా బాల్కొండ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు శుక్రవారం విహారయాత్రకు బయలుదేరి వెళ్లారు. హైదరాబాద్‌లోని ఎక్స్‌పోజర్ విజిట్‌లో భాగంగా హైదరాబాద్‌లోని జూపార్క్, బిర్లా సైన్స్ మ్యూజియం, నక్షత్రశాల, బిర్లామందిర్, తదితర ప్రాంతాలను విద్యార్థులు సందర్శించారు. విజ్ఞానయాత్రకు వెళ్ళిన విద్యార్థులకు విషయ పరిజ్ఞానం లభించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ సెకండ్ క్లాస్ న్యాయాధికారికి సన్మానం



న్యాయాధికారిని సన్మానిస్తున్న కమ్మర్‌పల్లి కేబీఏ సభ్యులు

కమ్మర్‌పల్లి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): కమ్మర్‌పల్లి వాస్తవ్యులు ప్రస్తుతం ఆర్మూర్ సెకండ్ క్లాస్ న్యాయాధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న గట్టు గంగాధర్‌ను కమ్మర్‌పల్లి బాల్‌బ్యాట్‌మెంటన్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. స్వగామం కమ్మర్‌పల్లి వచ్చిన సందర్భంగా కేబీఏ సభ్యులు ఆహ్వానించి సన్మానించారు. ఈకార్యక్రమంలో కమ్మర్‌పల్లి బాల్ బ్యాట్ మెంటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల బాలకిషన్, లుక్కగంగాధర్ ఆహ్మద్ హుసేన్, టీపీఎస్ ధరి, బోగ శ్యాం, చిలివేరి ప్రసాద్, శ్రీపాద రాజు, చింత తిరుపతి, నాగరాజు, చింత ప్రదీప్, ఆక్స్‌ఫడ్ శ్రీనివాస్, గంగాధర్, సుంకెట రమేష్, చింత పవన్, బద్దం మోహన్ రెడ్డి, ప్రసాద్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్‌డెస్క్

బోధన్‌రూరల్,మార్చి1(ఆంధ్రజ్యోతి): బోధన్‌మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని, అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ తెలిపారు. ప్రభుత్వం లేఅవుట్ల నందలి ప్లాట్లు, అనధికారిక లేఅవుట్లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020లో దరఖాస్తు చేసుకున్న వారు మార్చి 31, 2025లోగా క్రమబద్ధీకరించి ఫీజు చెల్లించిన వారికి 20శాతం రాయితీ లభిస్తుందని ఆయన తెలిపారు. దరఖాస్తుదారులకు ఏమైనా సందేహాలు ఉంటే ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కోటగిరిలో ప్రాథమిక పాఠశాల తనిఖీ



మాలివాడలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న ఎంపీడీవో

కోటగిరి, మార్చి 1(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండలంలోని మాలివాడ కాలనీ ప్రాథమిక పాఠశాలను శనివారం ఎంపీడీఓ శ్రీనివాస రెడ్డి తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన స్టాక్ రిజిష్టర్‌లను, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శానం సాయిలు, గంగరాజు తదితరులు ఉన్నారు.

మందుబాబుల ఆగడాలతో ఇబ్బందులు

● రాజంపేటలో రద్దీగా ఉన్న ప్రాంతంలోనే వైన్స్,కల్లుదుకాణం



వైన్స్ పరిసరాలలో మార్కెట్ సాగుతున్న దృశ్యం

రాజంపేట,మార్చి 1(ఆంధ్రజ్యోతి):రాజంపేట మండల కేంద్రంలోని శివాయి పల్లికి వెళ్లేదారిలో ప్రధాన చౌరస్తాలోనే కల్లుడిపోతో పాటు వైన్స్ ఉండడంతో ప్రజలు ఆ రోడ్డుగుండా ప్రయాణించాలంటేనే నానా అవస్థలు పడాల్సి వస్తుంది. ముఖ్యంగా మందుబాబు ఆగడాలతో మహిళలు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. స్కూల్ పిల్లలు తిరిగే దారిలో మద్యం దుకాణాలు ఉండడంతో పాటు నివాసాల మధ్య మద్యం దుకాణాలు ఏర్పాటుచేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పక్కనే మార్కెట్ ప్రాంతం ఉండడం మత్తులో వాహనాలపై ప్రయాణిస్తున్నవారు ఏదైన బీభత్సం సృష్టిస్తురని భయంభయంగా ఆరోడ్డులో నడవాలంటే భయంకర పరిస్థితి నెలకొంది.నివాస ప్రాంతంలోనే మూత్ర విసర్జన చేయడంతో పాటు తాగిన బాటిళ్లను పగలగొట్టడం చేస్తున్నారని అడ్డుకుంటే ఇష్టరీతిన తిడుతున్నారని వాపోతున్నారు. శివాయిపల్లి, తలమడ్ల, జంగంపల్లి, పొందుర్తి గ్రామాలకు ఈ దారి గుండానే ప్రయాణం చేస్తుండగా వాహనదారులకు సైతం మందుబాబులు, కల్లుప్రియులు మత్తులో అడ్డుగా వస్తు హల్‌చల్ సృష్టిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు.గతంలోనే వైన్స్ అక్కడి నుంచి మార్చాలని అధికారులకు గ్రామస్తులు విన్నవించిన అధికారులు నిమ్మకు నిరేత్తనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైన సంబంధిత అధికారులు జనసంచారం లేని చోట మద్యం షాప్, కల్లుదుకాణం ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు

రామారెడ్డి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలో మీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రంలో శనివారం 14 ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ శర్మ, నాగరాజు పంతులు, అబి పంతులు తదితరులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి పాటలతో ఆలయాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, వైద్యులు, మహిళలు, యువకులు, విద్యార్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజనీర్‌కు సన్మానం

జక్రాన్‌పల్లి, మార్చి1(ఆంధ్రజ్యోతి): నూతనంగా బాధ్యతలు చేపట్టిన పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజనీర్ సమతను శనివారం మాజీఎంపీపీ మైదం గంగు రాజన్న కలిశారు. అనంతరం సమతను పుష్పగుచ్ఛం, శాలువతో మాజీఎంపీపీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలి

కమ్మర్‌పల్లి,మార్చి1(ఆంధ్రజ్యోతి):విద్యార్థులకు ప్రభుత్వం ఆదేశించిన మెనూ ప్రకారం రుచి సూచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలని కమ్మర్‌పల్లి ఎంపీడీవో రాజా శ్రీనివాస్ సూచించారు. శనివారం మండలంలోని నాగాపూర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సంధ్య, హెచ్ఎం ఉపాధ్యాయులు ఉన్నారు.

పలు గ్రామాల పంచాయతీ రికార్డుల పరిశీలన

భీమ్‌గల్‌రూరల్, మార్చి1(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోనుగొప్పుల, సికింద్రాపూర్ గ్రామాల పంచాయతీలను శనివారం ప్రత్యేక అధికారి, ఎంపీవో జావిద్‌అలీ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యకమంలో ఆయా గ్రామపంచాయతీకార్యదర్శులు శ్రీనివాస్, గణేష్, కారోబార్, తదితరులు ఉన్నారు.

ట్రాక్టర్‌పై నుంచి పడి ఒకరి మృతి

ఎడపల్లి, మార్చి 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని జానకంపేట గ్రామంలో జానకంపేట నవీపేట ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందినట్టు ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నవీపేట మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన తెడ్డు శ్రీకాంత్(23) అనే వ్యక్తి ట్రాక్టర్ మీదినుండి క్రింద పడడంతో ట్రాలీ చక్రాలు అతనిపై నుండి వెల్లడంతో అక్కడికక్కడే మరణించాడని తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ సిరివేని రవి తన ట్రాక్టర్‌పై వెలుతుండగా అటువైపు వస్తానని శ్రీకాంత్ లిఫ్ట్ అడగగా తన ట్రాక్టర్‌పై ఎక్కించుకున్నానని తెలిపాడన్నారు. మృతుడి తల్లి సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతన్నట్టు ఎస్సై తెలిపారు.

తొర్లికొండలో వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు

జక్రాన్‌పల్లి, మార్చి1(ఆంధ్రజ్యోతి): మండలంలోని తొర్లికొండ గ్రామంలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం ఉత్సవాలను భక్తులు, గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వీడీసీసభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ వాహనంలోనే చెత్తను వేయాలి

ఆర్మూర్‌టౌన్, మార్చి1(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రతీ ఒక్కరు రోడ్లపై చెత్త వేయకుండా మున్సిపల్ వాహనానికి అందజేయా లని మున్సిపల్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ పర్యవరణ ఇంజనీర్ పూర్ణమౌళి, వార్డు ఆఫీసర్ నర్సయ్య, మెప్మా ఆర్పీలు, మహిళలు పాల్గొన్నారు.

ఫటా.. ఫట్...

దొంగతనాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

● ఎల్.రాజావెంకట్‌రెడ్డి, ఏసీపీ, నిజామాబాద్



దొంగతనాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నిజామాబాద్ ఏసీపీ ఎల్.రాజా వెంకటరెడ్డి తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రజలు కూడా దొంగతనాల నియంత్రణకు పోలీసు శాఖ ఆదేశాలను పాటించాలని కోరారు. 'ఆంధ్రజ్యోతి'తో ఏసీపీ మాట్లాడారు.

ఆంధ్రజ్యోతి : డివిజన్ పరిధిలో జరుగుతున్న దొంగతనాల నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ?

ఏసీపీ: దొంగతనాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాము. ప్రజలకు దొంగతనాల నివారణకు అవగాహన కల్పిస్తున్నాము

ఆంధ్రజ్యోతి : తాళం వేసిన ఇండ్లే టార్గెట్‌గా దొంగతనాలు జరుగడంలో ఎవరి వైఫల్యం ఉంది?

ఏసీపీ: తాళం వేసిన ఇండ్లనే కొందరు గుర్తు తెలియని వ్యక్తులు టార్గెట్ చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు.లక్షలు వెచ్చించి ఇండ్లు నిర్మిస్తున్న ప్రజలు నాణ్యమైన తాళాలు వినియోగించడం లేదు. దొంగతనాలకు పాల్పడే వారు ముఖ్యంగా మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలకు చెందిన వారుగా గుర్తిస్తున్నాము.

ఆంధ్రజ్యోతి : దొంగతనాల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి ?

ఏసీపీ: ప్రజలు దొంగతనాల నివారణకు నాణ్యమైన సెంట్రలైజ్ లాక్‌సిస్టంను వినియోగించుకోవాలి. నాణ్యమైన తాళాలు వేయకపోవడంతోనే దుండగులు సులభంగా తాళాలను ధ్వంసం చేసి దొంగతనాలకు పాల్పడుతున్నారు.

ఆంధ్రజ్యోతి : సీసీ కెమారాల అవసరం గురించి ప్రజలకు ఎటువంటి అవగాహన కల్పిస్తున్నారు ?

ఏసీపీ: ప్రతీఒక్కరు తమ ఇండ్లలో సీసీకెమారాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నాము. ఆధునిక సాంకెతిక పరికరాలను తమ సెల్‌ఫోన్‌లో అమర్చుకోవడం వల్ల దుండగులు ఇండ్లలోకి వచ్చిన వెంటనే తమ సెల్‌ఫోన్‌కు అలారం సిగ్నల్ వస్తుంది. దీంతో అప్రమత్తమైన సంబంధిత పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించే అవకాశాలు ఉంటాయి.

ఆంధ్రజ్యోతి : దొంగతనాల నియంత్రణపై ప్రజలకు ఎటువంటి సూచనలు చేస్తారు?

ఏసీపీ: ఇంటికి తాళం వేసి దూరప్రాంతాలకు వెళ్లే వారు తమ వద్ద ఉన్న విలువైన వస్తువులు, నగదును లాకర్‌లో పెట్టుకోవడం మంచిది. ఇలా చేయడం వల్ల దుండగులకు ఎటువంటి విలువైన వస్తువులు లభించవు. తమ వస్తువులకు భద్రత ఉంటుంది. పైగా తమ ఇంటి చుట్టుపక్కల వారికి తాము దూర ప్రాంతాలకు వెళ్తున్న విషయం చెప్పడంతో పాటు వారిని తమ ఇంటివైపు కన్నేసి ఉంచాలని చెప్పి వెళ్లాలి.

ఆంధ్రజ్యోతి : శివారు కాలనీల్లో నిఘా పెంచుకోవాలంటే ఎటువంటి చర్యలు పాటించాలి ?

ఏసీపీ: శివారు ప్రాంతాల్లో నివాసం ఉండే వారు ఒక కాలనీగా ఏర్పడి రాత్రి వేళ నిఘా పెట్టడానికి గతంలో ఉండే గుర్ఖాలను నియమించుకోవాలి. గస్తీ దళాలను సైతం ఏర్పాటు చేసుకుని దొంగతనాలను నియంత్రించే అవకాశాలు ఉంటాయి.

● (ఆంధ్రజ్యోతి, ఖిల్లా)





వరద గేట్లను తిలకిస్తున్న పర్యాటకులు (ఫైల్)



నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన పర్యాటకులు (ఫైల్)

నిజాంసాగర్ ప్రాజెక్టు

కళావిహీనం.. నిజాంసాగర్ పర్యాటకం!

- గత ప్రభుత్వ హయాంలో రూ.లక్షలు వెచ్చించినా కానరాని పర్యాటకం
- ఏకో పర్యాటకం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టేనా..!?
- అధికారులు స్థలాన్ని స్వాధీనం చేసుకున్నా కార్యరూపం దాల్చని ఏకో టూరిజం ఏర్పాటు
- పట్టింపు లేని పాలకులు, అధికారులు

నిజాంసాగర్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ఏకో టూరిజం ఏర్పాటు కలగా మిగిలిపోయింది. పాలకులు, అధికారులు పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్నరన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆనాడు నైజాం నవాబులు నిజాంసాగర్ ప్రాజెక్టును నిర్మాణం చేసి జాతికి అంకితం చేశారు. అప్పట్లో ప్రాచీన కట్టడాలు కనువిందు చేసే పార్కులు కూడా నిజాంసాగర్ ప్రాజెక్టు పరిసరాల ప్రాంతాల్లో ఉండేవి. ప్రభుత్వాలు, పాలకులు మారిన ప్పటికీ నైజాం నవాబుల పర్యాటకం కళావిహీనంగా మారిపోయింది. ఎన్నికలు వచ్చాయంటే ప్రజాప్రతినిధులకు నిజాంసాగర్ పర్యాటకం గుర్తుకు వస్తుందే తప్ప ఎన్నికలయ్యాక నిజాంసాగర్ పర్యాటక కేంద్ర ఏర్పాటు మాటనే మరిచిపోతారు. సమైక్య ఆంధ్ర నుంచి తెలంగాణ విడిపోయి తెలంగాణ రాష్ట్రం అవతరించినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిజాంసాగర్ ప్రాజెక్టుపై మక్కువ చూపింది కానీ లక్షలాది రూపాయలు ఖర్చు చేసిన ఫలితం శూన్యం. 2021 లో అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిజాంసాగర్ పర్యాటక స్థలాలతో పాటు ప్రాచీన కట్టడాలను మరమ్మతులు చేసి నైజాం నవాబుల కలలను సాకారం చేస్తామన్న అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ ఆశలు నిరాశయ్యాయి. రాష్ట్రంలో అధికారం కోల్పోవడంతో నిజాంసాగర్ పర్యాటకం ఏర్పాటు నోచుకోలేకపోయింది. నిజాంసాగర్ ప్రా జెక్టుపైన దాదాపు నైజాం నవాబులు పర్యాటకులకు ఆహ్లాదకరంగా గార్డెన్లు, అతిథి గృహాలు, నీళ్ల విరజిమ్మే ఫౌంటేయిన్‌లు, గార్డెన్ స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. కానీ కాలక్రమేనా నిర్వాణ కొరవడి అవి కళా విహీనంగా మారాయి. నైజాం నవాబులు నిజాం సాగర్ ప్రాజెక్టు నిర్మాణం చేసి వంద సంవత్సరాలు పూర్తయిన విషయం తెలిసిందే. వంద వసంతాలు పూర్తిచేసిన నిజాం సాగర్‌కు నిరాశగానే మిగిలిపోయింది. 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం విఐపి అతిథి గృహం గోల్ బంగ్లా గుల్గస్తి బంగ్లా మరమతులతో పాటు గుల్గాస్తి బంగ్లా ఆవరణలో పర్యాటకుల అవసరాల కోసం మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించారే తప్ప కనీస సౌకర్యాలు అప్పట్లో ఏర్పాటు చేయలేకపోయారు. గుల్గస్తి ఆవరణలో ఉన్న ఉన్న పర్యాటకం స్థలాలు చూపులకు నిరాశగానే మిగిలిస్తున్నాయి. నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించే పర్యాటకులలకు కనీస సౌకర్యాలు లేక అనేక పాట్లు పడుతూనే ఉన్నారు. 2021లో అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిజాంసాగర్ ప్రాజెక్టును పర్యటించి నాగమడుగు ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసేందుకు అప్పట్లో అధి కార యంత్రాంగం పర్యటన ఖరారు చేసినప్పటికీ నిజాంసాగర్ అందాలను కనువిందు చేసే విధంగా మరమ్మతులు చేశారు. కానీ అవి మూణ్నాళ్లకే కనుమరుగైపోయాయి. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టి 14 నెలలు గడిచింది. తెలంగాణ జిల్లాల్లోనే వెనుకబడ్డ నియోజకవర్గమైన జుక్కల్ కావడంతో ఈ నియోజకవర్గంలోని నిజాంసాగర్ ప్రాజెక్టు ఉండడం దుర దృష్టకరం అధికారంలోనికి వచ్చిన ప్రస్తుత ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతా రావు నిజాంసాగర్ ప్రాజెక్టుతో పాటు కౌలాస్ కోటలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దానని హామీలు ఇస్తూనే ఉన్నారు. కానీ నిజాంసాగర్ ప్రాజెక్టు ఏకో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సర్వే నెంబర్ 121లో 12 ఎకరాల 20 గుంటల భూమిని సేకరించి ఏకో టూరిజం అధికారులు స్థలాన్ని కైవసం చేసుకున్నారు. కానీ ఇప్పటికీ ఏకో పర్యాటక కేంద్రం ఏర్పాటుకు అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల సర్వత్రా నిరసనలు వ్యక్త మవుతూనే ఉన్నాయి. నిజాంసాగర్ ప్రాజెక్టు వీఐపీ అతిథి గృహం ఆవరణలో ఉన్న గార్డెన్ కూడా కనుమరుగైపోయింది. విందు చేసే పచ్చని చెట్లు నేలరాలిపోయాయి. వాటి స్థానంలో కొత్తవి నాటి పూర్వ వైభోగం తీసుకురావాల్సిన ఆలోచన ప్రజాప్రతినిధులకు అధికారులకు లేకపోవడం విశేషం. ఏకో పర్యాటక కేంద్రం ఏర్పాటు, గోల్ బంగ్లా సమీపంలో ఎంపిక చేసిన స్థలాన్ని గత ఏడాది డిసెంబర్ 13న రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి కూడా స్థలాన్ని పరిశీలించారు. కానీ రెండు నెలలు గడుస్తున్నా ఏకో పర్యాటక కేంద్రం ఏర్పాటు ఊసే లేకపోవడం గమనార్హం.. ప్రభుత్వాలు, పాలకులు మా రుతున్న నిజాంసాగర్ ప్రాజెక్టు, ప్రాచీన కట్టడాలు. గార్డెన్లపై సవతి ప్రేమ అవలంభిస్తుందని ఆరోపణలు వినవస్తూ ఉన్నా పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్నారని పర్యాటకులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి నిజాంసాగర్ ప్రాజెక్టు పరిసరాల్లో ఉన్న ప్రాచీన కట్టడాలను, గార్డెన్లను మరమ్మతులు చేయడంతో పాటు కొత్తగా ఏర్పాటు చేయనున్న ఏకో పర్యాటక కేంద్రం ఏర్పాటు పనుల ను కార్యరూపం దాల్చే విధంగా చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.



పర్యాటకులు అల్పాహారం చేసే స్థలం



గుల్గస్తి అతిథి గృహం ఇదే



నీళ్లు విరజిమ్మే ఫౌంటేయిన్లు



గోల్ బంగ్లా



గుల్గస్తి ప్రాంతంలో ఉన్న భారీ వృక్షాలు



నైజాం నాటి గార్డెన్ ఇదే

రామా.. నీ భూములకు

రక్షణ ఎవరు..!?

- దేవుని మాన్యం హారతి కర్పూరం
- పట్టించుకోని దేవాదాయ శాఖ అధికారులు
- 45 ఎకరాల్లో అక్రమంగా సాగు చేసుకుంటున్న వైనం



శిథిలావస్థకు చేరుకున్న ఇందల్వాయి రామాలయం

డిచ్‌పల్లి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): అది 187 సంవత్సరాల క్రితం నిర్మించిన ప్రాచీన ఆలయం. అప్పట్లో ఒక వెలుగు వెలిగిన ఆలయం నేడు అందవిహీనంగా మారుతుంది. ఆ గుడి ఇందల్వాయి రామాలయం. ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ రామాలయం భూములు డిచ్‌పల్లి మండలంలోని సుద్దులం, కోరట్‌పల్లి, గ్రామాల శివారులో సుమారు 45 ఎకరాలకు పైగా భూములు ఉన్నాయి. కానీ దేవాలయ శాఖ ఈ భూములపై శ్రద్ధ చూపని కారణంగా దేవుని మా న్యం కబ్జా కోరల్లో చిక్కుకుంది. శిథిలావస్థకు చేరిన ఆలయాన్ని ప్రజాప్రతినిధులు గానీ, అధికారులు గానీ పట్టించుకోకపోవడంతో ఆలయం కూలీ పోయే దశకు చేరుకుంది ఇప్పటికే కల్యాణ వేదిక, సత్రాలు, యజ్ఞశాల, మండపాలు, కూలీ పోయే దశకు చేరుకున్నాయి. గత 3ఏళ్ల క్రితం నాటి రాష్ట్ర దేవాలయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌లు గ్రామసుల కోరిక మేరకు ఆలయం సందర్శించారు. ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన ఇంత వరకు హామీ నేరవేర్చలేదు. ప్రభుత్వం సైతం మారిపోవడం ఆ విషయం కాస్తా మూలన పడింది. ఎండోమెంట్ అధికారులు నిర్లక్ష్య దోరనితో గ్రామస్థులు, భక్తులు, అసహనం వ్యక్తం చేస్తున్నారు. రామాలయానికి చెందిన కోట్లాది రూపాయలు విలువ చేసే భూములను తమ పేర పట్టాలు చేసుకునేందుకు కబ్జా రాయుళ్లు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. దీని కోసం ప్రజాప్రతినిధుల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. రామాలయ భూములపై కోర్టులో న్యాయ పరిష్కారం కోసం దేవాదాయ శాఖ అధికారులు కేసులు వేశారు.



ఆలయంలో రాముని విగ్రహం

తిరిగి భూములను స్వాధీనం చేసుకుంటాం

● ప్రభాకర్ (తహసీల్దార్)

రామాలయానికి చెందిన భూముల్లో రైతులు కొందరు అక్రమంగా సాగు చేసుకుంటున్నారు. ఆలయానికి చెందిన భూముల్లో రైతుల కబ్జాలో ఉన్న విషయం ఉన్నతాధికారుల దృష్టికి వచ్చింది. త్వరలోనే వాటిని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకొనుంది. ప్రభుత్వ భూములను ఎవరు కబ్జా చేసిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.



సుద్దులం, కోరట్‌పల్లి శివారులో ఆలయ భూముల్లో వరి సాగు చేస్తున్న దృశ్యం

చెక్‌డ్యాంల నిర్మాణాలతో పెరిగిన భూగర్భ జలాలు

- ఆనందం వ్యక్తం చేస్తున్న వేల్పూర్ పరిసర ప్రాంత రైతులు



పచ్చలనడ్కుడ వద్ద పెద్దవాగులో నిర్మించిన చెక్‌డ్యాం



జాన్కంపేట్ బీరప్ప ఆలయం వద్ద పెద్దవాగులో నిర్మించిన చెక్‌డ్యాం

ఆంధ్రజ్యోతి పరిశీలన

వేల్పూర్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నీటి బొట్టును ఒడిసి పట్టుకొని వినియోగంలోకి తేవాలని ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో పెద్ద వాగు, కప్పల వాగులో నీటి నిల్వ ఉండేటట్లు చర్యలు తీసుకుంది. గత నాలుగు నుంచి ఆరేళ్ల క్రితం మండలంలోని పచ్చల నడ్కుడ, జాన్కంపేట్ గ్రామాల మధ్య పెద్దవాగులో రెండు, వేల్పూర్, మోతె గ్రామాల మధ్య పెద్దవాగులో మూడు, వెంకటాపూర్ గ్రామం వద్ద ఒకటి, కుకునూర్ గ్రామ సమీపంలో పెద్దవాగులో ఒకటి చొప్పున భారీ చెక్ డ్యాంలు నిర్మించారు. కప్పలవాగులో మోతె వద్ద ఒకటి, అక్లూర్ గ్రామ సమీపంలో ఒకటి చెక్‌డ్యాంలు నిర్మించారు. ఈ పది చెక్‌డ్యాంల నిర్మాణానికి గాను సుమారు రూ.50కోట్ల వరకు నిధులు ఖర్చు చేశారు. ఐదేళ్ల క్రితమే మాజీ మంత్రులు, ప్రస్తుత ఎమ్మెల్యేలు హరిష్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి చెక్‌డ్యాంలను ప్రారంభించారు. ఈ చెక్‌డ్యాంల నిర్మా ణాల వల్ల పెద్దవాగు, కప్పలవాగు.ల్లో అడుగున సుమారు కిలోమీటరు న్నర వరకు నీరు నిల్వ ఉంటుంది. ఈ నీరు చెక్‌డ్యాంల్లో ఇరువైపుల రెండు కిలో మీటర్ల దూరం వరకు భూ గర్భజలాలు వృద్ధి చెందుతున్నాయని, ఈ ప్రాంతాల రైతులు అంటున్నారు. దీంతో చెక్‌డ్యాం పరిసర ప్రాంతాల్లోని రైతులు బోర్ల ద్వారా వ్యవసాయ పంటలు పండించుకోవడానికి ఉపయోగపడుతున్నాయి. గతంలో ఎత్తిపోయిన బోరు బావుల నుంచి సమృద్ధిగా నీరు వస్తుందని రైతులు ఆనంద పడుతున్నారు. వాగులో చెక్‌డ్యాంల వద్ద కొన్ని మీటర్ల లోతు నుంచి సిమెంట్ భారీ బెడ్ నిర్మించడం వల్ల అడుగున ఉన్న నీరు ఈ చెక్‌డ్యాం దాటి వెళ్లదు. దీంతో కిలోమీటరు నుంచి రెండు కిలో మీటర్ల అడుగున నీరు నిల్వ ఉంటుందని అధికారులు చెబుతున్నారు. కప్పలవాగుల్లో రెండు, పెద్ద వాగులో ఏడు చెక్‌డ్యాంల నిర్మాణాలు పూర్తి చేయగా ప్రస్తుతం వేల్పూర్, పచ్చల నడ్కుడ గ్రామాల మధ్య చెక్‌డ్యాం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. చెక్‌డ్యాం ముందు బాగంలోనే ఐదు మీటర్ల ప్లాట్ ఫాం నిర్మించారు. వర్షాకాలంలో చెక్‌డ్యాంలపై పై నుంచి వాగు పొంగి ప్రవహిస్తుంది. ఆ నీటి ప్రవాహనికి ప్లాట్‌ఫాం కొట్టుకుపోకుండా ఉండేందుకు ముం దు జాగ్రత్తగా ప్లాట్‌ఫారంను అనుకొని పెద్దబండ రాళ్లను ఏర్పాటు చేశారు. అంతేగాకుండా చెక్ డ్యాంకు ఇరువైపుల మట్టికట్టను నిర్మించి దాన్ని రోలర్‌తో గట్టిపరి చారు. కాగా నిర్మించిన రెండేళ్ల లోపే ఒకటి రెండు చెక్‌డ్యాంలకు ఇరువైపుల మట్టికట్ట వర్షం ప్రవాహనికి తెగిపోవడంతో కొందరు రైతులకు చెందిన విలువైన పంట భూములను కోల్పోయారు. తిరిగి తెగిపోయిన మట్టికట్టలను పునరుద్దరించారు. చెక్‌డ్యాంలను అనుకొని మట్టికట్ట లోపల, బయట కొంత దూరం వరకు రాయి కటకం చేశారు. ఏది ఏమైనప్పటికీ చెక్ డ్యాంల నిర్మాణాల వల్ల రెండు కిలో మీటర్ల దూరం వరకు భూగర్భ జలాలు పెంపొంది బోరు బావుల నుంచి పుష్కలంగా సాగునీరు అందడంతో వాగు చెక్ డ్యాంల పరివాహక ప్రాంత రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



వేల్పూర్, మోతె గ్రామాల మధ్య నిర్మించిన చెక్‌డ్యాం

చెక్‌డ్యాం నిర్మాణం వల్ల బోరు ద్వారా సాగునీరు అందుతుంది

● కొలిప్యాక శోభన్‌రెడ్డి, రైతు, జాన్కంపేట్



పెద్దవాగులో చెక్‌డ్యాం నిర్మించడం వల్ల బోరుబావుల ద్వారా వ్యవసాయానికి పుష్కలంగా సాగునీరు అందుతుంది. గతంలో ఎత్తిపోయిన బోర్ల నుంచి సైతం ప్రస్తుతం నీళ్లు వస్తున్నాయి. సాగునీటి కోసం అప్పట్లో చాలా బోర్లు వేసిన నీరు పడకపోవడం వల్ల ఇటు పంట, అటు డబ్బులు నష్టపోవాల్సి వచ్చింది. ప్రస్తుతం చెక్‌డ్యాం నిర్మాణంతో సాగునీరు అందడం తమ రైతులందరూ సంతోషంగా ఉన్నారు.

భూగర్భ జలాలు పెరిగాయి

● నోముల గంగారెడ్డి, రైతు, పచ్చలనడ్కుడ



వాగులో నిర్మించిన చెక్‌డ్యాంతో పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగాయి. దీంతో వ్యవసాయ సాగుకు డోకా లేదు. గతంలో సాగునీటి కోసం పడ్డ కష్టాలు అంత ఇంత కాదు. ప్రస్తుతం చెక్‌డ్యాం నిర్మాణం వల్ల బోర్ల నుంచి నీళ్లు రావడం, పంటలు సాగు చేసుకోవడం ఆనందంగా ఉంది.



కలశాలు ఊరేగిస్తున్న గ్రామస్థులు

ముగిసిన అఖండ హరినామ సప్తాహ

పెద్దకొడప్‌గల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాటేపల్లి గ్రామంలో వారం రోజుల నుంచి నిర్వహిస్తున్న అఖండ హరినామ సప్తాహ శనివారంతో ముగిసింది. సప్తాహ ముగింపు సందర్భంగా ప్రతీ ఇంటి నుంచి మహిళలు కలశం, నిండు బిందెలతో హాజరై, హనుమాన్ ఆలయం నుంచి గ్రామంలో కలశాల ఊరేగింపు నిర్వహించారు. గాథ పుస్తకాలతో పాటు, తులసీ కోట, నిండు బిందెలతో గ్రామంలో వార్కారీ భక్తులు ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భజన, కీర్తన, తబలా, సంగీత వాయిద్య కారులకు సత్కరించారు.



శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఏఎస్పీ

పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి: ఏఎస్పీ

కామారెడ్డి టౌన్, మార్చి1 (ఆంధ్రజ్యోతి): పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఏఎస్పీ చైతన్యరెడ్డి అన్నారు. శనివారం కామారెడ్డి పట్టణ పోలీసుస్టేషన్‌లో వివిధ మజిద్ కమిటీల పెద్దలతో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. రంజాన్ పండుగ సందర్భంగా పోలీసుల నుంచి పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దని ఈ సందర్భంగా ఏఎస్పీ కోరారు. సమావేశంలో సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరులో సైన్స్‌ఫేర్

● ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

భిక్కనూరు, మార్చి1 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని విజ్ఞాన్ పాఠశాలలో శనివారం సైన్స్‌ఫేర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థులు 74 ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ మేరకు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎం ఈవో రాజ్‌గంగారెడ్డి, తహసీల్దార్ శివప్రసాద్, ఎస్సై ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రదర్శనలను పరిశీలించి మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీసుకురావడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ విజయ్ భాస్కర్ అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

● దోమకొండలో..

దోమకొండ: మండల కేంద్రంలోని ఏకలవ్యా పాఠశాలలో శనివారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. విద్యార్థులు వివిధరకాల రూరల్, అర్బన్ ఏరియా, వేస్ట్ వాటర్ ట్రీట్‌మెంట్ ఫ్లంట్, ప్రకృతి ఫుడ్, హోమ్‌మెడ్‌తోపాటు పలు ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేందర్‌రెడ్డి, రజిత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులున్నారు.

అమరవీరులకు నివాళ్లు

రామారెడ్డి, మార్చి1 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన మాదిగ అమరవీరులకు జోహార్లు అంటూ ఎమ్మార్పీఎస్ రామారెడ్డి మండల నాయకులు నివాళులర్పించారు. మండల కేంద్రంలో శనివారం బాబా జగదేవన్‌రావు విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పెనుగుర్తి రాజనర్సయ్య మాట్లాడుతూ మాదిగ జాతి లక్ష్యం ఎస్సీ వర్గీకరణ సాధనలో ప్రాణాలు విడిచిన మాదిగ అమరవీరులకు యావత్ మాదిగ జాతి రుణపడి ఉంటుందని అన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మాన్యశ్రీ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ ఏ బీ సీ డీ వర్గీకరణ అయ్యేవరకు పోరాటం కొనసాగుతున్నదని వివరించారు. కార్యక్రమంలో రామారెడ్డి మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు కాస్తారి శైలజ, రామారెడ్డి మహిళా అధ్యక్షురాలు బాణాపురం లావణ్య, పద్మ గ్రామ కమిటీ అధ్యక్షులు ముస్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

తాడ్వాయి, మార్చి1 (ఆంధ్రజ్యోతి): శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి జన్మదిన సందర్భంగా బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు పరీక్ష కిట్లను అందజేశారు కార్యక్రమంలో సురేష్, నగేష్, చంద్రశేఖర్, రామారావు పాల్గొన్నారు.

బాధితులకు దుస్తుల పంపిణీ

రామారెడ్డి, మార్చి1 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండలం గొడుగు మరి తండా గ్రామ పంచాయతీ పరిధిలోని సున్నపురాళ్ల తండాలో బట్టు దేవకి, జమునకు చెందిన గుడిసె కరెంటు షాక్‌తో గుడిసె దగ్ధమైంది. దీంతో బాధితులకు శనివారం నారెడ్డి స్వచ్ఛంద సంస్థ ద్వారా 2వేల నగదు, దుస్తులు, దుప్పట్లు, 50కిలోల బియ్యాన్ని సంస్థ అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ నారెడ్డి మోహన్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో రామారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు రాగోతం రెడ్డి, మైనార్టీ నాయకులు సల్మాన్, నాయకులు బట్టు బాబురావు, గణేష్, బీర్ సింగ్, కుమ్మరి శంకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం'

లింగంపేట, మార్చి1 (ఆంధ్రజ్యోతి): బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని లింగంపేట బీజేపీ మండలపార్టీ అధ్యక్షుడు క్రాంతికుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. వరంగల్‌లో ఏయిర్ పోర్టు ఏర్పాటుకు మోదీ ప్రభుత్వం రూ.450 కోట్లు కేటాయించిందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం రూ.2కోట్లు విడుదల చేస్తోందని పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు.

విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి

మాచారెడ్డి, మార్చి1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గజ్జనాయక్ తండాకు చెందిన ఓ మహిళ విద్యుత్‌షాక్‌తో మృతి చెందింది. తండాకు చెందిన లావుడియా పోరాలి(45) ఫిబ్రవరి 28న రాత్రి ఇంటి నుంచివెళ్లి లచ్చపేట గ్రామశివారులో గల జక్కుల దేవేందర్ పొలంలో ఉన్న కరంట్ తీగలు తాగిలి విద్యుత్‌షాక్‌కు గురై మతి చెందింది. పొలంను అడవి పందుల నుంచి కాపాడుకోవడానికి తన పొలం చుట్టూ విద్యుత్ తీగలకు తగిలి ఆమె మృతిచెందింది. మృతురాలి కోడలు లావుడ్యా పిర్యాదు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు ఘటన స్థలాన్ని కామారెడ్డి ఏఎస్పీ చైతన్యరెడ్డి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి


కామారెడ్డి టౌన్, మార్చి1(ఆంధ్రజ్యోతి): మండలంలోని లచ్చాపేట గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రం వద్ద అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతిచెందినట్లు మాచారెడ్డి ఎస్సై అనిల్ తెలిపారు. మండలంలోని గజ్యానాయక్ తండాకు చెందిన లావుడ్యాపోరాలి (48) గంభీరావుపేట మండలం దేశాయిపేట గ్రామానికి చెందిన దేవేందర్‌కు చెందిన పొలంలో మృతిచెంది ఉన్నట్లు తెలిపారు. మృతదేహాన్ని కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి పరిశీలించి మాచారెడ్డి పోలీసులను వివరాలు అడిగితెలుసుకున్నారు. మృతురాలి పక్కనే పొలంలోని కరెంటు వైర్లు, బండరాయి ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. మృతురాలిని ఎవరైనా చంపారా?, లేక ప్రమాదవశాత్తు కిందపడి చనిపోయిందా అనే కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు. విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని ఎస్సై తెలిపారు.



ఘటనా స్థలం వద్ద మృత దేహాన్ని పరిశీలిస్తున్న ఏఎస్పీ

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

● కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ● భిక్కనూరు గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి యోగా చేసిన కలెక్టర్



పాఠశాలలో విద్యార్థులతో కలిసి యోగా చేస్తున్న కలెక్టర్



మొక్కలకు నీరు పడుతున్న దృశ్యం

భిక్కనూరు, మార్చి1 (ఆంధ్రజ్యోతి): యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని, ప్రతీఒక్కరు తన జీవన శైలిలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రాత్రి భిక్కనూరు గురుకుల పాఠశాలలో బస చేసిన కలెక్టర్ శనివారం ఉదయం విద్యార్థులతో కలిసి యోగా చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులు పరిక్షల్లో భాగంగా ఒత్తిడిని లోనుకావద్దని సూచించా రు. విద్యతో పాటుగా క్రీడల పట్ల దృష్టిసారి ంచాలన్నారు. అనంతరం భిక్కనూరు మండల కేంద్రంలోని పలుప్రాంతాలను కలెక్టర్ సందర్శించారు. వార్డుల్లో చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. 44వ జాతీయరహదారి గుండా ఉన్న దాబాల వద్ద చెత్తను సేకరించాలని, రోడ్డుపై దాబా యాజమానులు చెత్త వేస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం మొక్కలకు నీరు పట్టి వేసవీ దృష్ట్యా మొక్కలు ఎండకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో శ్రీనివాస్, తహసీల్దార్ శివ ప్రసాద్, ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి, ఈవో మహేష్‌గౌడ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్ మహేష్

ఎల్లారెడ్డిలో చలివేంద్రం ఏర్పాటు

ఎల్లారెడ్డి, మార్చి1 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద చలి వేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ మహేష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రజల, బాటసారుల దాహార్తిని తీర్చడానికి కలెక్టర్ ఆదేశాల మేరకు చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశామని, త్వరలో మరో రెండు చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆయనతో పాటు మున్సిపల్ ఏఈ వినోద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు

రామారెడ్డి, మార్చి1 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలో మీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రంలో శనివారం 14 ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ శర్మ, నాగరాజు పంతులు, అభి పంతులు తదితరులు అభిషేకాలు, ప్రత్యేకపూజలు నిర్వహించారు. భక్తిపాటలతో ఆలయాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, వైద్యులు, మహిళలు, యువకులు, విద్యార్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

బీర్కూర్, మార్చి1 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం బరంగేడ్గి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఆరోగ్య సిబ్బంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తల గురించి, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ ప్రీతి, ఏఎన్ఎం కావ్య తదితరులు ఉన్నారు.

స.హ. చట్టం బోర్డులను ఏర్పాటుచేయాలి

బీబీపేట, మార్చి1 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కుచట్టం బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని మండల ఆర్‌టీఐ చట్టం పరిరక్షణ కమిటీ నాయకులు తహసీల్దార్ ఆకుల సత్యనారాయణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆర్‌టీఐ చట్టం పరిరక్షణ కమిటీ మండల అధ్యక్షుడు నాంపల్లి మాట్లాడుతూ అన్నిప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారహక్కుచట్టం బోర్డులను ఏర్పాటుచేయడంతో సామాన్యునికి సమాచారం త్వరితగతిన అందుతుందని తెలిపారు. సమాచారాన్ని తెలుసుకోవడం ప్రతీపౌరుని హక్కు అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు హనుమంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

భారతదేశ విజ్ఞానశాస్త్ర అభివృద్ధి యువత చేతుల్లో ఉంది

● ఉస్మానియా యూనివర్సిటీసీ ప్రొఫెసర్ శివరాజ్

భిక్కనూరు, మార్చి1 (ఆంధ్రజ్యోతి): భారతదేశ విజ్ఞానశాస్త్ర అభివృద్ధి యువత చేతుల్లో ఉందని ఉస్మానియా యూనివర్సిటీసీ ప్రొఫెసర్ శివరాజ్ అన్నారు. శనివారం భిక్కనూరు మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో గల తెలంగాణ యూనివర్సిటీ సౌత్‌క్యాంపస్‌లో ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్ సీవీ రామన్ ఎఫెక్ట్ అనే అంశంపై చేసిన పరిశోధనల ఫలితంగా శాస్త్ర విజ్ఞానంలో చాలా మార్పులు వచ్చాయని, అనేక నూతన ఆవిష్కరణలకు ఊతం ఇచ్చిందన్నారు. యువత నైపుణ్యాలను అందిపుచ్చుకుని వికసిత్ భారత్ కోసం శాస్త్రవిజ్ఞాన రంగంలో ముందుకుసాగాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్‌గౌడ్, ప్రొఫెసర్ మధుకర్, ఫిజిక్స్ విభాగంగ హెడ్ మోహన్‌బాబు, వైస్‌ప్రిన్సిపాల్ రాజేశ్వరీ, సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

దోమకొండ, మార్చి1 (ఆంధ్రజ్యోతి): పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి పద్మ అన్నారు. మండలంలోని అంబార్‌పేట గ్రామంలో ఆమె మురికి కాలువల వెంబడి సిబ్బందితో దోమల మందు పిచికారీ చేయించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా వేయలన్నారు. ఎవరైన చెత్తను బయట వేస్తే వారికి రూ.1 వేయి జరిమానా విధిస్తామన్నారు. నీరు వృధా చేయకూడదని సూచించారు. కార్యక్రమంలో కారోబర్, సిబ్బంది పాల్గొన్నారు.



అంబార్‌పేటలో దోమల మందు పిచికారీ చేస్తున్న సిబ్బంది

కిష్టాపూర్‌లో భారీ చోరీ

● 10 తులాల బంగారు ఆభరణాలు, రూ.50 వేల నగదు అపహరణ



చోరీ జరిగిన ఇంట్లో వస్తువులను పరిశీలిస్తున్న ఎస్సై రాజశేఖర్

బీర్కూర్, మార్చి1 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన నార్లపల్లి భూమయ్య ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 10 తులాల బంగారు ఆభరణాలు, 50వేల నగదు షాపులోని వస్తువులు దొంగలు అపహరించుకుని పోయినట్లు బాధితులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. కిష్టాపూర్ గ్రామానికి చెందిన నార్లపల్లి భూమయ్య, లక్ష్మీ దంపతులు కిరాణాషాపు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. షాప్‌ను అనుకొని ఇల్లు కూడా ఉంది. ఇదిలా ఉండగా గత నెల 18వ తేదిన భూమయ్య ఇంటికి , షాపుకు తాళాలు వేసి ముంబాయిలో ఉన్న తన తమ్ముడి వద్దకు భార్యలక్ష్మీతో కలిసి వెళ్లాడు. పది రోజుల అనంతరం శనివారం స్వగ్రామానికి తిరిగి వచ్చాడు. మెయిన్ డోర్ తాళం తీసి ఇంట్లోకి ప్రవేశించాడు. ఇంట్లో వస్తువులు మొత్తం చిందర వందరగా పడి ఉన్నాయి. బీరువా కట్ చేయబడి ఉంది. అందులో దాచి ఉంచిన 10 తులాల బంగారు ఆభరణాలు, 50 వేల నగదు కనిపించలేదు. ఇంట్లో నుంచి షాపులోకి వెళ్లే తలుపులు కూడా పగులగొట్టబడి ఉన్నాయి. షాపులో వస్తువులు కూడా చోరీకి గురయ్యాయి. అయితే దొంగల ముందస్తు జాగ్రత్తగా తమ ఆచూకి లభించకుండా ఇంట్లో షాపులో కారం పొడిని వెదచల్లారు. భూమయ్య దొంగతనం జరిగిందని నిర్ధారించుకుని వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఇల్లును, షాప్‌ను పరిశీలించారు. క్లూస్ టీమ్‌ను రప్పించి దొంగల వేలి ముద్రలు సేకరించారు. గత పది రోజుల క్రితం భూమయ్య తన ఇంటికి తాళాలు వేసి వెళ్లిన విషయం తెలుసుకుని దొంగలు దొంగతనానికి పాల్పడి ఉంటారని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తెగిపోతున్న బంధాలు

(5వ పేజీ తరువాయి)

చేసుకుంటున్నారు. మద్యం మత్తులోను క్షణకావేశంలోను జరిగేదాడిలో భర్త లేదా భార్య ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఉన్నాయి. మరికొన్ని కేసుల్లో వివాహేతర సంబంధాల విషయాల్లో భార్యభర్తల మధ్య గొడవలు జరిగి విషయం బయటకు పొక్కడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

కామారెడ్డిలో భార్యను హత్య చేసిన భర్త

(5వ పేజీ తరువాయి)

ప్రయత్నం చేసేలోపు నర్సింలు సైతం అదే కత్తితో తన కడుపులో పొడుచుకుని ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు.ఈ విషయాన్ని పట్టణ పోలీసు స్టేషన్‌కు స్థానికులు సమాచారం చేరవేయడంతో వారు సంఘటన స్థలాన్ని చేరుకుని నర్సింలును కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అతనిని పరిక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్‌కు రిఫర్‌చేశారు. అతని పరిస్థితి విషమంగానే ఉందని అపస్మారక స్థితిలో ఉన్నాడని సీఐ తెలిపారు. కామారెడ్డి ఏఎస్‌పీ చైతన్యరెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి పట్టణ పోలీసులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సింలు, మహేశ్వరీలు మాత్రమే ఆర్‌బీ నగర్‌లో నివాసం ఉంటుండగా వారికి సంబంధించిన కుటుంబీకులు ఎవరూ లేకపోవడంతో మహేశ్వరి మృతదేహాన్ని కామారెడ్డి మార్చురీకి పోలీసులు తరలించారు. నర్సింలు స్పృహలోకి వచ్చాక పూర్తి విచారణ జరిపి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని పట్టణ సీఐ తెలిపారు.

చాంద్ నజర్ ఆగయా!

(5వ పేజీ తరువాయి)

మాసపు నెలవంక దర్శనంతోనే ఈ తరావి నమాజ్ ప్రారంభమవుతుంది. శవ్వాల్ నెల వంక దర్శనంతోఈ తరావి నమాజ్ ముగుస్తుంది. పూర్తి ఖురాన్ కంఠస్థమున్న హాఫిజ్‌లు ఆయా మసీదుల్లో ఈ తరావి నమాజ్ ను చదివిస్తారు. ఖురాన్ లోని థిఠి భాగాల్లో ప్రతిరోజు తరావి నమాజ్‌లో ఒక భాగం లేదా కొన్నిచోట్ల మసీదుల్లో రెండు, మూడు భాగాల చొప్పున చదివి పూర్తి చేస్తారు. ఈ తరావి నమాజ్ చదివించడం కోసం దాదాపు అన్ని మసీదుల్లోను ఖురాన్ కంఠస్థమున్న హాఫిజ్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తారు.

● ముస్తాబైన మసీదులు.. సైరన్ కూతలు

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైనందున ఉమ్మడి జిల్లాల్లో మసీదులన్నీ ముస్తాబైయ్యాయి. ఉపవాస దీక్షాపరులు ప్రతీరోజు ఐదు సార్లు నమాజ్ చేయడానికి, ఉపవాస దీక్షలు విరమించడానికి మసీదులకు వెళ్లనుండటంతో మసీదులకు రంగులువేసి, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి ముస్తాబు చేశారు. రంజాన్ రాకతో ఉమ్మడి జిల్లాలో నెల రోజులపాటు ఆధ్యాత్మిక సందడి నెలకొన నుంది. రంజాన్ మాసంలో ప్రతి రోజు సహార్, ఇఫ్తార్ సమయాల్లో మసీదుల నుంచి వచ్చే సైరాన్ కూతలతో పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలు మార్మోగనున్నాయి.



నిజాంసాగర్ ప్రాజెక్ట్‌ను సందర్శించిన గురుకుల విద్యార్థులు

నవోదయ విద్యాలయాన్ని సందర్శించిన గురుకుల విద్యార్థులు

పెద్దకొడప్‌గల్, మార్చి1 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన గురుకుల విద్యార్థులు పీఎం శ్రీ ట్వినింగ్ స్కూల్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా నిజాంసాగర్ మండలం అచ్చంపేట్ నవోదయ విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సరిత మాట్లాడుతూ తమ పాఠశాల పీఎం శ్రీట్వినింగ్ ప్రోగ్రాంకు ఎంపికైనట్లు చెప్పారు. ఇందులో భాగంగానే తమ పాఠశాల విద్యార్థులు నవోదయ పాఠశాలను సందర్శించినట్లు తెలిపారు. నవోదయ పాఠశాల కేంద్రప్రభుత్వ పాఠశాల కావడంతో పాఠశాలలో గల సౌకర్యాలు కొత్త అంశాలపై తమ విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. నవోదయ పాఠశాలలో లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్‌లను విద్యార్థులకు చూపించామన్నారు. అనంతరం నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించి వివరాలను విద్యార్థులకు తెలిపామన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం తీరు, ప్రాజెక్ట్ ఉపయోగాల గురించి విద్యార్థులకు వివరించామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విఠల్, స్వాతి, మహేశ్వరి, ఫాతిమా, సవిత, పిఈటి జ్యోతి, భగత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

తాడ్వాయి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధమైనట్లు స్థానికులు తెలిపారు. మండలానికి చెందిన రామాగౌడ్‌కు చెందిన ఇంట్లో బతుకుదెరువు కోసం వచ్చిన రూపా అనే మహిళ అద్దెకు ఉంటోంది. ఇంట్లో నిప్పు తునకలు పడి ప్రమాదవశాత్తు ఇంటిమీద పడ్డాయి. ఇంటిపైన కప్పిన టార్పాలిన్‌కు నిప్పు అంటుకుని ఇంట్లో ఉన్న వస్తువులు, బియ్యం, ఇతర సర్టిఫికెట్లు ఖాళీ బూడిదయ్యాయి. వీటివిలువ సుమారు రూ.25వేలు ఉంటుందని అధికారులు తెలిపారు. దగ్ధం అయిన ఇల్లును మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ హారిక సందర్శించారు.

పట్టుదల, ఏకాగ్రత విజయానికి సోపానాలు

తాడ్వాయి, మార్చి1 (ఆంధ్రజ్యోతి): హెల్పింగ్ బ్రిడ్జి ఫర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో కృష్ణాజివాడి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు విజయ స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ బ్రిడ్జి ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధులు శ్రీధర్‌రావు, సంతోష్, రాజు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, చదివేటప్పుడు ఏకాగ్రతతో చదివి పట్టుదలతో ప్రయత్నిస్తే ఉన్నత స్థాయికి చేరవచ్చని సూచించారు. మన చుట్టూ ఎంతోమంది ఉన్నతులుగా మారారు. అని వారిలో గ్రామానికి చెందిన ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి గారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు పరీక్షకిట్లను బహుమ తులుగా అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం నివేదిత, ప్రతినిధులు శ్రీధర్‌రావు, సంతోష్, కుమార్ రాజు, సంతోష్, కృష్ణకర్ రావు, ఉపాధ్యాయులు హేమంత్ కుమార్ పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న ప్రతినిధులు

పెద్దారెడ్డిలో కారును ఢీకొన్న లారీ : ఒకరి మృతి

● మరో ఇద్దరు సీరియస్



మృతుడు పూల్‌సింగ్



ఘటనా స్థలం వద్ద క్షతగ్రాతులు

ఎల్లారెడ్డి, మార్చి1 (ఆంధ్రజ్యోతి): కారును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన ఎల్లారెడ్డి మండలంలోని పెద్దారెడ్డి గ్రామ సమీపంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగిరెడ్డిపేట మండలంలోని రాఘవపల్లి తండాకు చెందిన పూల్ సింగ్ ఆయన కుటుంబ సభ్యులతో కలిసి కారులో ఉదయం కామారెడ్డిలో హాస్టల్‌లో ఉంటున్న ఆయన కుమారుడి వద్దకు వెళ్లాడు. తిరిగి ఎల్లారెడ్డి మీదుగా వారి బంధువులు ఇద్దరితో కలిసి రాత్రి రాఘవపల్లి తండాకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో పెద్దారెడ్డి గ్రామ సమీపంలో పెట్రోల్ బంకు పక్కన మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న లారీ కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న పూల్‌సింగ్ (35) అక్కడికక్కడే మృతిచెందాడు. మరో నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వీరిద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటనపై ఎల్లారెడ్డి ఎస్సై మహేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సినిమా గైడ్ కామారెడ్డి

కామారెడ్డి

దర్శన్	- చావా
ప్రియా 70	- రిటర్న్ ఆఫ్ దా డ్రాగన్
ప్రియా 35	- శబ్దం

బాన్సువాడ

మహేశ్వరి	- లైలా
వెంకటేశ్వర	- చావా

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	100	120	150
వెన్‌కాబ్(కిలో)	:	110	140	180

